ఈ-పేపర్ తెలుగు డైలీ 8PM

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

శుక్రవారం 21, జూలై 2023



ఇయ్యాల్టి న్యూస్,
అంబర్ పేట, జూలై 21:

ఏఐసీసీ అధక్షుడు మల్లికార్జున ఖర్గే పుట్టిన రోజు సందర్భంగా గాంధీ భవన్‌లో శుభాకాంక్షలు తెలుపుతున్న అంబర్ పేట నియోజకవర్గం కాంగ్రెస్ కార్యదర్శి శంభుల శ్రీ కాంత్ గౌడ్



## భారీ వర్షాలు..

సీఎస్‌కు సీఎం కేసీఆర్ కీలక ఆదేశాలు

2



## ఉద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పబోతున్న సీఎం కేసీఆర్ ...!

2



## కూల్ వెదర్.. గరం గరం బిర్యానీ..

హైదరాబాద్‌లో ఒక్కసారిగా పెరిగిన ఆర్డర్స్. ఏకంగా ఎన్నంటే..?

2




# వదలని వాన..

# జనం హైరానా..

### ముంపు ప్రాంతాల్లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్.. అప్రమత్తంగా ఉండాలని సూచన

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 21:** రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పల్లెలు, పట్టణాలు తడిసి ముద్దవుతున్నాయి. ఇక అంబర్ పేటలో వరుసగా నాలుగు రోజుల నుంచి ముసురు పడుతుండటంతో ప్రజలు ఇండ్లకే పరిమిత మయ్యారు. పలు ప్రాంతాల్లో భారీ వర్షానికి వీధులన్నీ జలమయమయ్యాయి. హుస్సేన్‌సాగర్ నీటిమట్టం గరిష్ఠస్థాయికి చేరడంతో పరిసర ప్రాంతాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అంబర్ పేట, గోల్నాక డివిజన్లలోని పలు లొతట్టు ప్రాంతాలపై కూడా వరద నీటి ప్రభావం పడింది. అంబర్ పేట ప్రధార రహదారిలో వర్షం నీరు చేరడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది కాగా.. ఇయ్యాల గోల్నాక డివిజన్ లోని ఖాజాగరిబ్ నగర్, కృష్ణా నగర్, లంక, శాస్త్రీ నగర్, కమలా నగర్ ప్రాంతాల్లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ పర్యటించారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో కాల్వలు, డ్రైనేజీలు, అక్కడక్కడా కూలిన చెట్లను పరిశీలించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... భారీ వర్షాల నేపథ్యంలో కరెంట్ స్తంభాలకు, ట్రాన్స్ఫార్మర్లకు దూరంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలబడినా, డ్రైనేజీలు పొంగినా అలాగే రోడ్లపై చెట్లు పడిపోయినా వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. అలాగే శిధిలావస్థకు చేరిన ఇళ్ళల్లో నివసించే వారు మరింత అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు అత్యవసరం ఐతే తప్ప బయటకు వెళ్లకూడదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సూచించారు. ఇక అంబర్ పేట డివిజన్ లో ని పలు ప్రాంతాల్లో లోకల్ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ పర్యటించారు. పటేల్ నగర్ లో డ్రైనేజీ సమస్య ఏర్పడడంతో వెంటనే సంబంధిత సిబ్బందిని పిలిపించి సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆరిఫ్ , సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.



గోల్నాక లంకలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



పటేల్ నగర్‌లో డ్రైనేజీ సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, .జూలై 21:**



బాగ్ అంబర్ పేట కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు శివ తండ్రి డప్పు కృష్ణ అకాల మరణం చెందాడు ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.



గోల్నాక కు చెందిన మరో బీఆర్ఎస్ నాయకులు ఠాకూర్ తల్లి జగదాంబ కాలం చేశారు. ఆమె భౌతికకాయానికి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

బీజేపీ స్టేట్ ఆఫీసులో తెలంగాణ అధ్యక్షులుగా చార్జ్ తీసుకుంటున్న జి.కిషన్ రెడ్డి





అంబర్ పేటలో బీజేపీ నేత యశ్వంత్ అందించిన ఖడ్గం ఎత్తిన జి.కిషన్ రెడ్డి

## బీజేపీ తెలంగాణ చీఫ్‌గా

# జి.కిషన్ రెడ్డి బాధ్యతల స్వీకరణ..

### లక్ష్మణ్,ఈటల, డీకే అరుణ ఏమన్నారంటే?

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 21:**
బీజేపీ తెలంగాణ అధ్యక్షుడిగా కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన సభలో పలువురు బీజేపీ నేతలు పాల్గొని మాట్లాడుతూ బీఆర్ఎస్ పై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణ నుంచి బీజేపీకి గత లోక్‌సభ ఎన్నికల్లో నాలుగు పార్లమెంట్ సీట్లు దక్కాయని, వచ్చే ఎన్నికల్లో గెలవడానికి మార్గం సుగమం అయిందని అన్నారు. డబ్బు సంచులతో బీఆర్ఎస్ కొన్ని సీట్లు గెలిచిందని చెప్పారు.
ఒక మహిళా కార్పొరేటర్ ఫ్లెక్సీల గొడవను అడ్డుకునేందుకు వెళ్తే ఆమె పై 307 సెక్షన్ కింద కేసు పెట్టారని అన్నారు. భవిష్యత్తు అంతా బీజేపీదే అని చెప్పడం మాత్రమే కాదని, గెలిచి చూపిస్తామని తెలిపారు. తెలంగాణలో కాషాయ జెండా ఎగరాలని మోదీ చెప్పారని అన్నారు. కిషన్ రెడ్డి నాయకత్వంలో అందరం కలిసి పని చేస్తామని చెప్పారు. డీకే అరుణ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ పిరికి పంద చర్యలకు పాల్పడుతోందని అన్నారు. బీజేపీ నేతలను అరెస్ట్ చేయిస్తున్నారని, కేంద్ర మంత్రి అని చూడకుండా అరెస్ట్ చేశారని విమర్శించారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడానికి కలిసి కట్టుగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎంపీ లక్ష్మణ్ మాట్లాడుతూ... బీజేపీ కార్యకర్తగా పనిచేసిన వారు నలుగురు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అయ్యారని చెప్పారు. పార్టీ కోసం, సిద్ధాంతం కోసం పని చేసిన చాలా మంది కార్యకర్తలు బీజేపీలో ఉన్నారని తెలిపారు. బండి సంజయ్ సేవలను పార్టీ గుర్తిస్తుందని అన్నారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం ఒకటేనని చెప్పారు. అక్రమాలకు పాల్పడే పార్టీలకు వ్యతిరేకంగా పోరాటం చేయడం కోసం బీజేపీలోకి కిరణ్ కుమార్ రెడ్డి వచ్చారని చెప్పుకొచ్చారు. ఎన్ని కుటుంబ పార్టీలు ఏకం అయినా మోదీని ఏమి చేయలేవని చెప్పారు.

### ఆ సెంటిమెంట్ కొనసాగించిన కిషన్ రెడ్డి.. గతంలో బీజేపీ అధ్యక్షుడిగా బండి సంజయ్ కూడా..

నాల్గోసారి తెలంగాణ బీజేపీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన కిషన్ రెడ్డి భాగ్యలక్ష్మి టెంపుల్ సెంటిమెంట్‌ని కొనసాగించారు. బండి సంజయ్ అధ్యక్షుడిగా ఉన్నపుడు భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకొని తన బాధ్యతల ప్రస్థానం మెదలు పెట్టారు. ఆయన ఆ బాధ్యతల్లో ఉన్నంత కాలం కూడా ముఖ్యమైన సందర్భాల్లో చార్మినార్ భాగ్య లక్ష్మి అమ్మవారిని దర్శించుకునేవారు. అలా ఆ ఆలయానికి తెలంగాణ బీజేపీ మాజీ అధ్యక్షుడికి ప్రత్యేక అనుబంధం ఉండేది. ఇప్పుడు అదే సెంటిమెంట్‌ను కొనసాగిస్తూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసే ముందుగా అమ్మవారిని దర్శించుకొని తన పని మొదలు పెట్టారు. ఈ మేరకు భాగ్యలక్ష్మి దేవాలయంలో కిషన్ రెడ్డి పూజలు నిర్వహించారు. అనంతరం అంబర్ పేటలో బీజేపీ నేత యశ్వంత్ అందించిన ఖడ్గం ఎత్తిన కిషన్ రెడ్డి అక్కడి నుంచి అంబర్ పేటలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి, లిబర్టీ అంబేద్కర్ విగ్రహానికి పూ మాల వేసి నివాళులు అర్పించారు. ఆ తరువాత బషీర్ బాగ్ కనకదుర్గ ఆలయంలో పూజలు చేసారు. అటు నుంచి గన్ పార్క్ అమరవీరుల స్థూపం వద్దకు చేరుకుని అమలవీరులకు నివాళులు అర్పించారు కిషన్ రెడ్డి. అనంతరం గన్ పార్క్ నుంచి తెలంగాణ బీజేపీ కార్యాలయానికి ర్యాలీగా తరలివెళ్లారు.
కాగా, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బీజేపీ అధ్యక్ష బాధ్యతలను చేపట్టడం ఇది నాలుగో సారి. ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో బీజేపీ అధ్యక్షుడిగా రెండు సార్లు బాధ్యతలు నిర్వర్తించిన ఆయన.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ తొలి అధ్యక్షుడిగా ఉన్నారు. తాజాగా నాలుగో సారి అధ్యక్ష పగ్గాలను అందుకున్నారు.



భాగ్యలక్ష్మి ఆలయంలో పూజలు చేస్తున్న కిషన్ రెడ్డి



అలీకేఫ్ చౌరస్తాలో జ్యోతిబాపూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జి.కిషన్ రెడ్డి



ఇయ్యాల్టి న్యూస్,
అంబర్ పేట, జూలై 21:

అంబర్ పేట సర్కిల్ కొత్త డీఎంసీ గా పదవీ బాధ్యతలు చేపట్టిన మారుతి దివాకర్ ఇయ్యాల ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వరద పరిస్థితిపై ఎమ్మెల్యే కాలేరు డీఎంసీతో చర్చించారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైన సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు.

## ఇంజినీరింగ్

# ఫస్ట్ ఫేజ్...

### సెల్ఫ్ రిపోర్టింగ్‌కు ఎల్లుండి అవకాశం

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 21:** తెలంగాణలోని ఇంజినీరింగ్ కాలేజీల్లో ప్రవేశాల నిమిత్తం ఈ నెల 16వ తేదీన ఫస్ట్ ఫేజ్ సీట్లను కేటాయించిన సంగతి తెలిసిందే. ఫస్ట్ ఫేజ్‌లో సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 22వ తేదీ లోపు ఆన్‌లైన్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్ చేసేందుకు అవకాశం కల్పించారు అధికారులు. అయితే గత రెండు మూడు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా.. సెల్ఫ్ రిపోర్టింగ్ తేదీని పొడిగించారు. ఫస్ట్ ఫేజ్‌లో సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 23వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించి, సెల్ఫ్ రిపోర్టింగ్ చేసేందుకు టీఎస్ ఎంసెటర్ కన్వీనర్ అవకాశం కల్పించారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు.

ఫస్ట్ ఫేజ్‌లో 85.48 శాతం మంది విద్యార్థులు సీట్లు పొందిన విషయం విదితమే. మూడు యూనివర్సిటీలు, 28 ప్రయివేటు కాలేజీల్లో 100 శాతం సీట్లు నిండాయని అధికారులు పేర్కొన్నారు.

యూనివర్సిటీల్లో 85.12 శాతం, ప్రయివేటు యూనివర్సిటీల్లో 75.08 శాతం, ప్రయివేటు కాలేజీల్లో 85.71 శాతం సీట్లు నిండాయి. మొత్తం 82,666 ఇంజినీరింగ్ సీట్లు ఉండగా, ఫస్ట్ ఫేజ్‌లో 70,665 సీట్లు భర్తీ అయ్యాయి. ఇంకా 12,001 సీట్లు మిగిలి ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

TELANGANA STATE COUNCIL OF HIGHER EDUCATION


TS EAMCET

### నేను, మా అన్న, నాన్న సరే.. నా భర్తను
# లాగడమేమిటి?: అర్వింద్‌పై కవిత ఫైర్



**ఇయ్యాల్టి న్యూస్, నిజామాబాద్, జూలై 21:** తనపై చేసిన అవినీతి ఆరోపణలను నిజామాబాద్ ఎంపీ, బీజేపీ నేత ధర్మపురి అర్వింద్ 24 గంటల్లో నిరూపించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శుక్రవారం సవాల్ చేశారు. లేదంటే ఆయన ముక్కు నేలకు రాయాలన్నారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు తెచ్చిన వాటిని ఇప్పుడు అర్వింద్ తన ఖాతాలో వేసుకుంటున్నారన్నారు. రెండు కేంద్రీయ విశ్వవిద్యాలయాలను, స్పైస్ బోర్డును తాను ఎంపీగా ఉన్నప్పుడు తీసుకు వచ్చానన్నారు. తన భర్తపై ఆరోపణలు చేసి, రాజకీయాల్లో లేని ఆయనను రాజకీయాల్లోకి ఎందుకు లాగుతున్నారన్నారు.
తాను, తన తండ్రి, అన్న రాజకీయాల్లో ఉన్నాం కాబట్టి ఊరుకున్నామని, కానీ తన భర్తను లాగడం సరికాదన్నారు.

### ఈ నెల 24న బంగాళాఖాతంలో మరో అల్పపీడనం..
# తెలంగాణలో భారీ వర్షాలు




**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 21:** ప్రస్తుతం ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీర ప్రాంతాలను ఆనుకుని బంగాళాఖాతంలో ఓ అల్పపీడనం కొనసాగుతుండగా, అదే ప్రాంతంలో ఈ నెల 24న మరో అల్పపీడనం ఏర్పడనుందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) వెల్లడించింది. రుతుపవన ద్రోణి కూడా స్థిరంగా కొనసాగుతుండడంతో, విస్తారంగా వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది.
కాగా, రాగల 5 రోజులకు ఐఎండీ తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన చేసింది. తెలంగాణ, కోస్తాంధ్ర, యానాం ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని, అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది.
ఇవాళ తెలంగాణలో అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని, జులై 25న ఉత్తరాంధ్రలో అతి భారీ వర్షపాతం నమోదయ్యే సూచనలు ఉన్నాయని ఐఎండీ వివరించింది.

# కూల్ వెదర్ .. గరం గరం బిర్యానీ..
### హైదరాబాద్‌లో ఒక్కసారిగా పెరిగిన ఆర్డర్స్. ఏకంగా ఎన్నంటే..?






**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 21:** హైదరాబాద్‌లో గడిచిన నాలుగు రోజులుగా భారీ వర్షం కురుస్తోన్న విషయం తెలిసిందే. సూర్యుడు కనిపించక చాలా రోజులవుతోంది. రాత్రి, పగలు అనే తేడా లేకుండా వర్షం కురుస్తూనే ఉంది. దీంతో ప్రజలంగా ఇంటికే పరిమితం అవుతున్నారు. అత్యవసరమైతే తప్ప అడుగు బయటకు పెట్టడం లేదు. ఇక విద్యా సంస్థలతో పాలు పలు ప్రభుత్వ సంస్థలకు సైతం సెలవులు ప్రకటించడంతో అంతా ఇళ్లకే పరిమితం అయ్యారు. ఇంకేముంది ఓవైపు చలి వణికిస్తుంటే మరోవైపు వేడి వేడిగా బిర్యానీలను లాగించేస్తున్నారు ప్రజలు. ఇంట్లో కూర్చొని ఎంచక్కా ఆన్‌లైన్‌లో ఆర్డర్ పెట్టుకుంటున్నారు. గడిచిన రెండు, మూడు రోజుల్లో భారీగా ఆర్డర్లే దీనికి ప్రత్యక్ష సాక్ష్యంగా చెబుతున్నారు. వర్షాలు మొదలైన తర్వాత స్విగ్గి, జొమాటోతో పాటు పలు ఇన్‌లైన్ డెలివరీ ఏజెన్సీలకు రోజులో ఏకంగా 1.30 లక్షల ఆర్డర్లు పెరిగినట్లు నివేదికలు చెబుతున్నాయి. ఒక్కసారిగా ఆర్డర్లు పెరగడంతో డెలివరీ బాయ్స్ ఆర్డర్స్‌ను అందుకోలేక ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ వ్యాప్తంగా మొత్తం 32 వేల మంది డెలివరీ బాయ్స్ ఉన్నారు. సాధారణంగా వీరు రోజులో కనీసం 6 డెలివరీలు చేస్తుంటారు.
అయితే వర్షం మొదలైన తర్వాత ఈ సంఖ్య ఏకంగా 12కి చేరడం విశేషం. ఉదయం, మధ్యాహ్నం, రాత్రి సమయాల్లో ఆర్డర్స్ భారీగా పెరిగినట్లు డెలివరీ బాయ్స్ చెబుతున్నారు.

# భారీ వర్షాలు..
### సీఎస్‌కు సీఎం కేసీఆర్
# కీలక ఆదేశాలు

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 21:** గోదావరి నది పరీవాహక ప్రాంతం ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా భద్రాచలం వద్ద గోదావరి నది ఉద్ధృతంగా ప్రవహిస్తున్నందున ప్రభుత్వం మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేసింది. ఈ నేపథ్యంలో చేపట్టవలసిన అత్యవసర చర్యల కోసం ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి పలు ఆదేశాలు జారీ చేశారు.
పోలీసు సహా ప్రభుత్వ యంత్రాంగాన్ని, సంబంధిత శాఖలను అప్రమత్తం చేస్తూ తక్షణ చర్యలకు ఉపక్రమించాలని సూచించారు. భద్రాచలంలో ముంపుకు అవకాశం ఉన్న ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా యుద్ధప్రాతిపాదికన సహాయక చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. గతంలో వరదల సందర్భంగా పనిచేసిన అధికారుల సేవలను వినియోగించుకోవాలని సీఎం తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ కలెక్టర్ గా పనిచేస్తున్న దురిశెట్టి అనుదీప్ ను తక్షణమే బయలుదేరి భద్రాచలం వెళ్ళి అక్కడి పరిస్థితులను బట్టి సహాయక చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా వుండాలని సీఎం ఆదేశించారు. వర్షాలు, వరద సహాయ చర్యల కోసం రాష్ట్ర సచివాలయంతో పాటు, కలక్టరేట్లు, ఎమ్మార్వో కార్యాలయాల్లో కంట్రోల్ రూంలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. సహాయక చర్యల కోసం హెలికాప్టర్, ఎన్డీఆర్ఎఫ్ దళాలను అందుబాటులో ఉంచాలని సీఎం ఆదేశించారు. కేసీఆర్ ఆదేశాల మేరకు కంట్రోల్ రూం సహా హెలికాప్టర్లు, సంబంధిత సహాయక చర్యలకు అవసరమయ్యే అన్ని ఏర్పాట్లను చేసిన అధికార యంత్రాంగం, భద్రాచలంలో సహాయక చర్యలు చేపట్టడానికి సిద్ధం చేసింది. రెవెన్యూ, పంచాయితీ రాజ్, వైద్య, ఆరోగ్య శాఖ, డిసాస్టర్ మేనేజ్‌మెంట్ వంటి ఇతర శాఖల అధికారులు అప్రమత్తంగా వుండాలని, దీనికి సంబంధించి సమన్వయంతో తక్షణ చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షించాలని సీఎస్ కు సూచించారు. ఎటువంటి పరిస్థితులు తలెత్తినా ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు.





### భద్రాచలం వద్ద గోదావరికి
# పెరుగుతున్న వరద ఉద్ధృతి

**ఇయ్యాల్టి న్యూస్, భద్రాద్రి, జూలై 21:** తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి నది పోటెత్తుతోంది. భద్రాచలం వద్ద గోదావరి వరద రూపు సంతరించుకుంటోంది. నీటిమట్టం అంతకంతకు పెరుగుతోంది. ప్రస్తుతం భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 43.9 అడుగులుగా నమోదైంది. అటు, ధవళేశ్వరం వద్ద గోదావరి పరవళ్లు తొక్కుతోంది. భారీగా వరద నీరు వస్తున్న నేపథ్యంలో ఔట్ ఫ్లో 8.48 లక్షల క్యూసెక్కులుగా ఉంది. ఇవాళ భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రరూపం దాల్చే అవకాశాలు కనిపిస్తుండడంతో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు పరిస్థితులు సమీక్షించేందుకు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ భద్రాచలం చేరుకున్నారు. గోదావరి వరద తీవ్రత తగ్గే వరకు మంత్రి అక్కడే ఉండి అధికార యంత్రాంగాన్ని నడిపించనున్నారు.



### హిమాయత్ సాగర్
# గేట్లు ఓపెన్..
### మూసీలోకి నీళ్లు విడుదల


**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 21:**
భారీ వర్షాలకు హైదరాబాద్ జంట జలాశయాలు హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ రిజర్వాయర్లు పూర్తిగా నిండాయి. పై నుంచి వరద వస్తుండటంతో.. జులై 21వ తేదీ సాయంత్రం హిమాయత్ సాగర్ రెండు గేట్లు ఎత్తి.. కిందకు నీళ్లు విడుదల చేశారు అధికారులు. గేట్ నెంబర్ 5, గేట్ నెంబర్ 10 ను.. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఓపెన్ చేశారు. రెండు గేట్లను ఒక్క అడుగు మేరకు పైకి ఎత్తి.. నీటికి కిందకు వదులుతున్నారు. డ్యాంలోకి వరద పెరిగితే మరింత గేట్లు ఓపెన్ చేస్తామని చెబుతున్నారు అధికారులు.హిమాయత్ సాగర్ గేట్లు తెరిచి.. మూసీ నదిలోకి నీటిని విడుదల చేస్తుండటంతో.. మూసీ పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు అధికారులు. మరో నాలుగు, ఐదు రోజులు ఇలాగే విధంగా కొనసాగవచ్చని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం హిమాయత్ సాగర్ లోకి ఇన్ ఫ్లో 12 వందల క్యూసెక్కులుగా ఉండగా.. రెండు గేట్ల నుంచి ఔట్ ఫ్లో 700 క్యూసెక్కులుగా ఉంది.హిమాయత్ సాగర్ రిజర్వాయర్ గేట్లు ఓపెన్ చేసిన విషయం తెలుసుకున్న స్థానికులు పెద్ద సంఖ్యలో చూడటానికి తరలి వస్తున్నారు. నిండు కుండలా ఉన్న హిమాయత్ సాగర్ చూసి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రాబోయే రోజుల్లో హైదరాబాద్ కు భారీ వర్ష సూచనలు ఉన్నాయని.. దీంతో మరింత వరద వచ్చే అవకాశం ఉందని.. అప్పుడు గేట్లు ఎక్కువగా తెరుస్తాం అంటున్నారు అధికారులు.



# 'ప్లీజ్'.. వర్క్ ఫ్రమ్ హెూమ్ చెయ్యండి'..

### నగర పౌరులకు సీపీ అభ్యర్థన

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 21:** హైదరాబాద్ నగర ప్రజలకు అలెర్ట్. వర్షం మరో 2 రోజులు దంచి కొట్టే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఉద్యోగులు వర్క్ ఫ్రమ్ చేయాలని నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ కోరారు. అత్యవసరం అయితేనే ఆఫీసులకు వెళ్లాలని సూచించారు. "ఈ ఎడతెరపి లేని వర్షంలో రెయిన్‌కోట్లు, జంగిల్ షూలు ధరించి విధులు నిర్వర్తిస్తున్న మా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ అధికారులకు, సిబ్బందికి పౌరులందరూ సహకరించాలని అభ్యర్థిస్తున్నాను" అని సీవీ ఆనంద్ ట్వీట్‌లో పేర్కొన్నారు. భారీ వర్షాలకు రోడ్లపై గుంతలు ఏర్పడి వర్షపు నీటితో నిండిపోతున్న నేపథ్యంలో.. ప్రమాదాలను నివారించేందుకు సీపీ ప్రజలను అలెర్ట్ చేశారు.నగరంలో ప్రజలు ఎవరైనా వరదలో చిక్కుకుపోయినా, చెట్ల కొమ్మలు విరిగి పడినా, ఇతర వర్షపాత సంబంధిత సమస్యలు ఏమైనా ఉన్నా... హెల్ప్‌లైన్ నంబర్లు 040-21111111 లేదా 9000113667 కాల్ చేయాలని అధికారులు సూచించారు.






### మహారాష్ట్ర నుంచి ఎంపీగా
# పోటీకి.. కేసీఆర్?

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 21:** వచ్చే ఏడాది పార్లమెంటు ఎన్నికలు జరగబోతున్నాయి. మరోవైపు టీఆర్ ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చి జాతీయ స్థాయిలో రాజకీయాలు చేసేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. ఇప్పటికే తెలంగాణను దాటి మహారాష్ట్రలో కేసీఆర్ దూకుడు పెంచారు. మహా రాష్ట్రలో ఇప్పటికే పలు భారీ బహిరంగసభలను నిర్వహించారు. ఆ రాష్ట్రానికి చెందిన పలువురు నేతలు, కార్యకర్తలు బీఆర్ఎస్ లో చేరారు. ఇంకోవైపు పార్లమెంటు ఎన్నికల్లో మహారాష్ట్ర నుంచి పోటీ చేయాలని కేసీఆర్ భావిస్తున్నారని చెపుతున్నారు. నాందేడ్ లేదా ఔరంగాబాద్ నుంచి పోటీ చేయాలనుకుంటున్నారని సమాచారం. మహారాష్ట్ర నుంచి పోటీ చేస్తే జాతీయ స్థాయిలో పార్టీ బలోపేతమవుతుందని ఆయన భావిస్తున్నారని తెలుస్తోంది.



### దేశంలో ముస్లింలు 20 కోట్ల మంది..
# ప్రకటించిన కేంద్రం

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ,జూలై 21:** దేశంలో ముస్లింల జనాభా 20 కోట్లకు చేరినట్లు కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రి స్మృతి ఇరానీ లోకసభ వేదికగా వెల్లడించారు. 2023 నాటికి దేశంలో ముస్లిం జనాభా ఎంతన్న దానిపై తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) నాయకుడు మాలా రాయ్ అడిగిన ప్రశ్నకు.. ఆమె ఈ విధంగా బదులిచ్చారు. 2011 జనాభా లెక్కల ప్రకారం.. దేశ జనాభాలో ముస్లింలు 14.2 శాతం(17.2 కోట్లు) ఉన్నారని తెలిపిన కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ.. 2023 నాటికి వారి జనాభా 19.7 కోట్లకు చేరుకుంటుందని అంచనా వేయబడినట్లు లిఖితపూర్వక సమాధానమిచ్చారు.. అయితే, దేశంలోని పస్మాండ ముస్లింల జనాభాకు సంబంధించిన ప్రశ్నలకు మాత్రం మంత్రి సమాధానం ఇవ్వలేదు. కాగా, జూలై 2020లో అంచనా వేసిన నివేదిక ప్రకారం.. 2023 నాటికి దేశ జనాభా 138.8 కోట్లకు చేరుకుంటుందని అంచనా వేశారు.



### ఉద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పబోతున్న సీఎం కేసీఆర్ ...!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 21:** తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు కేసీఆర్ సర్కారు గుడ్‌న్యూస్ చెప్ప నుంది. వారి జీతభత్యాలు పెరగనున్నాయి. ప్రభుత్వ ఉద్యో గుల జీతభత్యాల అధ్యయనం కోసం త్వరలో రెండో పీఆర్సీని వేయనుంది. ఇదే సమయంలో మధ్యంతర భృతిని కూడా ప్రక టించేందుకు కసరత్తు చేస్తోంది. ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్య పథకం ఈహెచ్ఎస్‌పైనాకీలక నిర్ణయాలు తీసుకోనుందని తెలుస్తోంది. ఈహెచ్ఎస్ పటిష్ఠ అమలుకు విధి విధానాలను రూపొందించనుంది. ప్రభుత్వ ఉద్యోగుల హౌసింగ్‌పై కూడా ప్రభుత్వం కీలక ప్రకటన చేయనుంది. రాబోయే పది రోజుల్లో అన్ని ఉద్యోగ సంఘాలతో సీఎం కేసీఆర్ సమావేశం కాను న్నారు. ఈ అంశాలపై చర్చించి విధి విధానాలపై నిర్ణయం తీసుకుంటారని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

## ఫోన్ చూడొద్దని తండ్రి మందలింపు... 90 అడుగుల ఎత్తు నుంచి దూకి... ?

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్‌డెస్క్, జూలై 21:** చిన్న కారణానికే తనువు చాలిస్తున్నారు ఈ తరం యువత. తాజాగా తండ్రి మందలించాడని ఓ యువతి 90 అడుగుల ఎత్తైన జలపాతంపై నుంచి అమాంతం నీళ్లలోకి దూకి అఘాయిత్యానికి పాల్పడింది. వివరాల్లోకెళ్తే..ఛత్తీస్‌గఢ్ బస్తర్ జిల్లా జగదల్పూర్ నుంచి 38 కిలోమీటర్ల దూరంలో చిత్రాకోట్ జలపాతం వద్ద మంగళవారం సాయంత్రం ఈ ఘటన చోటుచేసుకుంది. ఓ యువతి జలపాతం చివరి దాకా వెళ్లి నిల్చుంది. కొందరు వ్యక్తులు గమనించి వెళ్లొద్దని ఆమెను వారించారు. అయినా ఆమె వినకుండా అమాంతం దూకేసింది. ఐతే ఆశ్చర్యకరంగా అంత ఎత్తు నుంచి పడ్డా ఆమెకు ఏం కాకపోవడం విశేషం. నీటి ప్రవాహం అధికంగా ఉండడంతో రాళ్లపై పడకుండా నేరుగా నీళ్లలో పడింది. ఆమె ప్రాణాలతో ఉండటాన్ని గమనించిన స్థానికులు పడవల్లో వెళ్లి రక్షించారు. జలపాతం వద్ద కొందరు యువకులు ఈ దృశ్యాలను వీడియో తీసి సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేయడంతో అదికాస్తా వైరల్‌గా మారింది.



## తల్లి సరదా కోరిక తీర్చిన కూతురు..

# దుబాయ్ నుంచి 10 కిలోల టమోటాలు ?



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 21:** దేశవ్యాప్తంగా టమాటా ధరలు ఠారెత్తిస్తున్నాయి. అది లేనిదే వంట పూర్తవదు కొందామంటే చుక్కలెక్కి కూర్చున్నాయి ధరలు. సప్లయ్ తక్కువ డిమాండ్ ఎక్కువ మధ్యతరగతి జనమే టమాటా మాటెత్తితే హడలిపోతున్నారు. ఇక సామాన్యుడు నోరెత్తే పరిస్థితే లేదు. దేశంలో టొమాటో ధరలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో తమ మంచి మనసును చాటుకుంటున్నారు. కొందరు ఆఫర్లు ప్రకటిస్తే.. మరికొందరు ఫ్రీగా పంచిపెడుతున్నారు. ఇలాంటి మరో ఘటన సోషల్ మీడియా నేటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంది.

తల్లిపై ఉన్న ప్రేమను టమాటోలతో తీర్చుకున్న ఘటన సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.ఎట్విట్టర్' Revs' అనే యూజర్ ఇటీవల దుబాయ్‌కి చెందిన తన సోదరి భారతదేశంలోని వారి తల్లికి అసాధారణమైన బహుమతి గురించి ఒక సంతోషకరమైన కథను షేర్ చేశారు. 10 కిలోల టమోటాలు దుబాయ్ నుంచి పంపిచింది. తల్లికి ఫోన్ చేసి నేను వస్తున్న ఏమైనా తేవాలా అని అడగడంతో.. ఆమె సరదాగా ఓ 10 కిలోల టమోటాలు తీసుకురమ్మంది. విచిత్రమైన అభ్యర్థనను పట్టించుకోని కుమార్తె తన తల్లి కోరికను తీర్చాలని నిర్ణయించుకుంది. ఆమె టమోటాలను జాగ్రత్తగా ప్యాక్ చేసి, వాటిని తన సూట్‌కేస్‌లో ఇండియాకు తీసుకొచ్చింది.

హృదయాన్ని కదిలించే సంజ్ఞ చాలా మంది ట్విట్టర్ వినియోగదారుల దృష్టిని ఆకర్షించింది. ఆ మహిళ చేసిన పోస్టు వైరల్ అవుతోంది. ఈ ట్వీట్‌కు 52వ పైగా వీక్షణలు మరియు 700 కంటే ఎక్కువ లైక్‌లు వచ్చాయి, ఎందుకంటే ద్రవ్యోల్బణం యొక్క సవాలు సమయంలో తన తల్లిని సంతోషపెట్టడానికి కుమార్తె చేసిన ప్రయత్నాలను నెటిజన్లు మెచ్చుకున్నారు.

### ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం దిశగా కీలక చర్చలు

# శ్రీలంక అధ్యక్షుడితో మోదీ భేటీ..



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 21:** మిత్రదేశం శ్రీలంకతో ఎప్పటిలాగానే సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. శ్రీలంక ప్రభుత్వం అక్కడి తమిళుల ఆకాంక్షలు నెరవేరుస్తుందని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. భారత పర్యటనలో ఉన్న శ్రీలంక అధ్యక్షుడు.. ప్రధాని మోదీతో ద్వైపాక్షిక చర్చలు జరిపి పలు ఒప్పందాలు చేసుకున్నారు. ఇరు దేశాల మధ్య దీర్ఘకాల ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకునే దిశగా ఇరువురు నేతలు చర్చించారు. గత ఏడాది.. శ్రీలంక తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న తర్వాత ఆ దేశ అధ్యక్షుడు తొలిసారి భారత్ వచ్చారు. శ్రీలంకలో సంక్షోభం నెలకొన్న సమయంలో భారత్ అండగా నిలిచింది. దాదాపు 4 బిలియన్ డాలర్ల మేర ఆర్థిక తోడ్పాటుతోపాటు ఔషధ సామగ్రి వంటి రూపాల్లో సాయం అందించిన భారత్‌కు ఈ సందర్భంగా విక్రమసింఘె ధన్యవాదాలు తెలిపారు.

# దేశంలోనే వింత రైల్వే స్టేషన్.!

## అక్కడికి వెళ్లాలంటే పాకిస్తాన్ వీసా కంపల్సరీ..

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 21:** సాధారణంగా మనం విదేశాలకు వెళ్లాలనుకున్నప్పుడు.. కచ్చితంగా వీసా ఉండాలి. లేదంటే ఆయా దేశాల్లో నో ఎంట్రీ. అయితే మన సొంత దేశంలో మాత్రం ఓ చోట నుంచి మరో ప్రాంతానికి ఎలాంటి వీసా లేకుండానే ప్రయాణించవచ్చు. అయితే ఇండియాలోనే ఉన్న ఒక ప్రదేశానికి మాత్రం మీరు వెళ్లాలనుకుంటే.. మీ దగ్గర ఇండియా పాస్‌పోర్ట్, పాకిస్తాన్ వీసా కంపల్సరీ. అదేంటని ఆశ్చర్యపోతున్నారా.? అయితే ఈ స్టోరీ చదివేసేయండి..

భారత్, పాకిస్తాన్ సరిహద్దుకు సమీపంలో ఉన్న ఏకైక ఇండియన్ రైల్వే స్టేషన్ అత్తారి . ఈ రైల్వే స్టేషన్‌కు ఎంతో వైవిధ్యమైన చరిత్ర ఉంది. ఇక్కడికి ఇండియన్స్ వెళ్లాలంటే.. పాకిస్తాన్ వీసా ఉండాల్సిందే. ఈ స్టేషన్ రెండు దేశాల బోర్డర్‌లో ఉండటం వల్ల ఎప్పుడూ భద్రతా దళాల పర్యవేక్షణలో ఉంటుంది. రెండు, మూడు దశల్లో తనిఖీలు నిర్వహిస్తారు. ఇక్కడ ఏ వ్యక్తి అయినా.. వీసా లేకుండా పట్టుబడితే.. అతడిపై విదేశీ చట్టం-14 కింద కేసు నమోదవుతుంది. ఇదిలా ఉంటే.. భారత్, పాక్ మధ్య నడిచే సంఝౌతా ఎక్స్‌ప్రెస్‌ను సైతం ఈ అత్తారి స్టేషన్ నుంచే జూలై 22, 1976 సంవత్సరంలో ప్రారంభించారు. ఇక ఈ స్టేషన్ నుంచి ట్రైన్ టికెట్ కొనుగోలు చేసే ప్రతీ ప్రయాణికుడి దగ్గర నుంచి.. అతడి పాస్‌పోర్ట్ నెంబర్ తీసుకున్న తర్వాత.. వారికి బెర్త్



కన్ఫర్మ్ చేస్తారు.కాగా, ఈ స్టేషన్ నుంచి బయల్దేరిన రైలు ఒక్క క్షణం ఆలస్యమైనా.. ఆ వివరాలు భారత్, పాకిస్తాన్ రిజిస్టర్లలో నమోదవుతుంది. అలాగే ఇక్కడ ఫోటోలు తీయడం నిషేధం. అంతేకాకుండా పంజాబ్ పోలీసులు ఈ అత్తారి రైల్వేస్టేషన్‌కు కాపలాగా ఉంటారు.



# ప్రపంచంలో నెంబర్ 1 స్టూడెంట్ ఫ్రెండ్లీ సిటీగా లండన్.. మరి ఇండియాలో..?

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 21:** ప్రపంచంలో అన్నింటికంటే బెస్ట్ స్టూడెంట్ ఫ్రెండ్లీ సిటీగా బ్రిటన్ రాజధాని నగరం అయిన లండన్ నిలిచింది. క్వాక్‌క్వారెల్లీ సైమండ్స్ అనే సంస్థ 2024 సంవత్సరానికి సంబంధించిన స్టూడెంట్ ఫ్రెండ్లీ సిటీల జాబితాను రూపొందించింది. ఈ జాబితాలో గత ఏడాది మాదిరిగానే ఈసారి కూడా లండన్ నగరానికి అగ్ర స్థానం దక్కింది.ఆ తర్వాత జపాన్ రాజధాని టోక్యో, దక్షిణ కొరియా రాజధాని సియోల్, ఆస్ట్రేలియాకు చెందిన మెల్‌బోర్న్, జర్మనీలోని మ్యూనిచ్ నగరాలు వరుసగా రెండు, మూడు, నాలుగు, ఐదు స్థానాల్లో ఉన్నాయి. టోక్యో 2023 జాబితాలో ఏడో స్థానంలో ఉండగా.. ఈసారి ఐదు స్థానాలు మెరుగుపర్చుకుని సెకండ్ ప్లేస్‌లో నిలిచింది. ఇక మిగతా నగరాల ర్యాంకుల్లో పెద్దగా మార్పులేమీ జరగలేదు.

ఇక ఫ్రాన్స్ రాజధాని పారిస్, ఆస్ట్రేలియాకు చెందిన మరో నగరం సిడ్నీ, జర్మనీ రాజధాని బెర్లిన్, స్విట్జర్లాండ్‌కు చెందిన జ్యూరిచ్, మసాచుసెట్స్‌కు చెందిన బోస్టన్ నగరాలు వరుసగా 6 నుంచి 10 స్థానాల్లో ఉన్నాయి. బెర్లిన్, జ్యూరిచ్ నగరాలు రెండూ 8వ ర్యాంకుతో ఉన్నాయి. 2023 జాబితాలో జ్యూరిచ్ 4వ ర్యాంకు, బెర్లిన్ 6వ ర్యాంకు దక్కించుకున్నాయి.ఇక మన దేశం విషయానికి వస్తే మహారాష్ట్ర రాజధాని ముంబైకి 2024 స్టూడెంట్ ఫ్రెండ్లీ నగరాల జాబితాలో 118వ ర్యాంకు దక్కింది. అదేవిధంగా దేశంలో నెంబర్ 1 స్టూడెంట్ ఫ్రెండ్లీ నగరంగా కూడా ముంబై నిలిచింది. అదేవిధంగా భారత రాజధాని ఢిల్లీకి 132వ ర్యాంకు, కర్ణాటక రాజధాని బెంగళూరు నగరానికి 147వ ర్యాంకు, తమిళనాడు రాజధాని చెన్నైకి 151వ ర్యాంకు దక్కాయి.

## నా పొట్ట నా ఇష్టం' రెస్టారెంట్..

# నెట్టింట నవ్వులు పూయిస్తోన్న హొటళ్ల పేర్లు




**ఇయ్యాల్టి న్యూస్, వెబ్‌డెస్క్, జూలై 21:** ఇటీవల కాలంలో భోజన ప్రియుల్నిఆకర్షించేందుకు కొన్ని హొటళ్లు, రెస్టారెంట్ల యజమానులు వినూత్నమైన పేర్లు పెడుతుంటారు. డిఫరెంట్ థీమ్స్‌తో, క్యాచీ నేమ్స్‌తో వ్యాపార రంగంలో దూసుకు పోతు న్నారు. ఐతే ఆ పేర్లలో సెన్సాఫ్ హ్యూమర్ ఉంటే విందుతో పాటు పసందు తోడవుతుంది. తమ క్రియేటివిటీతో వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు నవ్వులుగా చేసుకు పోతున్నారు. అలాంటి కొన్ని వింత రెస్టారెంట్ల పేర్లు వింటే నవ్వాపుకోలేరంతే..లేటెస్ట్‌గా 'నా పొట్ట నా ఇష్టం' అనే రెస్టారెంట్ పేరు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

ఈ రెస్టారెంట్ పేరుపై పలు ఫన్నీ మీమ్స్ కూడా నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. రాజమండ్రిలోని దానవాయిపేటలో ఈ రెస్టారెంట్ ఉంది. ఇదే పేరుతో తెలంగాణ జగిత్యాలలోనూ ఉంది. మొదట్లో టేస్ట్, క్వాలిటీ బావుంటే చాలనుకునే కస్టమర్లు ఇప్పుడు మౌత్ పబ్లిసిటీ ఉన్న రెస్టారెంట్లకు తెగ క్యూ కడుతున్నారు.'సోడా బాటిల్ ఓపెన్ వాలా' ఇదో ఫాస్ట్ ఫుడ్ సెంటర్. 'రామ్ భరోస్' ఇది నార్త్ ఇండియన్ రెస్టారెంట్. ఈ ఉత్తరాది రెస్టారెంట్లకు డిమాండ్ మామూలుగా ఉండదు.

ఇక మన హైదరాబాద్ విషయాని కొస్తే.. సెకండ్ వైఫ్, తిందాంరా మామ, తిన్నంత భోజనం, నిరుద్యోగి ఎంఏ & బీఈడి, ఉప్పు కారం, కోడికూర-చిట్టిగారె, దిబ్బ రొట్టి, వియ్యాలవారి విందు, బకాసుర, తాలింపు, తినేసి పో.. వంటి పలు రెస్టారెంట్లు నగరంలో పలు ప్రాంతాల్లో ఉన్నాయి. మీకు కుదిరినప్పుడు వీటిపై ఓ లుక్కేయండి.

## అదును చూసి ఆధునిక పద్ధతితో

# లాభాలు..

### టమాట సాగుతో 90 లక్షలు సంపాదించిన రైతు..

**ఇయ్యాల్టి న్యూస్, మెదక్ , జూలై 21:** టమాటాలకు సరైన ధరలేక రోడ్డు పక్కన పారబోసి, మద్దతు ధర లేదని పొలాల్లోనే పంటను దున్నేసిన రోజులు చూసాం.. కానీ ఇప్పుడు సీన్ రివర్స్ అయ్యింది.. ఇప్పుడు టమాటాలన కలిగిన వ్యక్తికి డబ్బులే డబ్బులు.. ఎందుకు అంటే టమాటాకు అంత డిమాండ్ ఉంది మార్కెట్‌లో.. ఆ డిమాండ్‌ను గుర్తించి టమాటా సాగు చేసి అందులో




సక్సెస్ అయ్యి 90 లక్షల రూపాయలు సంపాదించారు ఓ రైతు.. ఇది ఎక్కడో ఇతర రాష్ట్రాల్లో అనుకంటే మీరు పప్పులో కాలేసినట్లే.. సదరు రైతు మన తెలంగాణ రాష్ట్రానికి చెందినవారే.. మీరు చదివింది నిజమేనండి.. మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం మహ్మద్ నగర్‌కి చెందిన రైతు మహిపాల్ రెడ్డి టమాటా సాగు చేసి ఇప్పటి వరకు 90 లక్షల రూపాయలు సంపాదించారు.ఆయన మొదటి నుంచి ఎక్కువగా కూరగాయల సాగే చేసేవారు.. అయితే టమాటా పంటను ఎక్కువగా మన రాష్ట్రాల వారు మే, జూన్, జులైలో ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకుంటారు. .దీన్ని గుర్తించిన మహిపాల్ రెడ్డి ఏప్రిల్‌లో టమాటా సాగు ప్రారంభించారు. ఈ సమయంలో మన రాష్ట్రాల్లో వేడి బాగా ఉంటుంది కాబట్టి సాగు ఎక్కువ రాదు అని చాలా మంది సాగు చేయరు అందుకే టమాటాకు డిమాండ్ ఎక్కువగా ఉంటుంది అని గమనించి, దానికి అనుగుణంగా సాగు చేసి లక్షల రూపాయలు గడించారు.. నూతన, ఆధునిక వ్యవసాయం పద్ధతిలో ఈ టమాటా సాగు చేసారు.మొత్తం 9 ఎకరాల్లో టమాటా సాగు చేస్తే.. ఎకరాకు 2 లక్షల పెట్టుబడి ఖర్చు వచ్చింది.. ఇక ఎకరాకు పది లక్షల లాభం వచ్చింది.. అంటే 9 ఎకరాలకు 90 లక్షల లాభం వచ్చింది.. ఇంకా తోటలో టమాటా ఉంది. ఇది మొత్తం అయిపోయే సరికి మహిపాల్ రెడ్డి కోటి రూపాయలు సంపాదించే అవకాశం లేకపోలేదు..టమాటాపై కోటి రూపాయలు వస్తుండం తో మహిపాల్ రెడ్డిని చూసి మిగతా రైతులు అవాక్కయతున్నారట.

## అయోధ్యలో రామాలయ ప్రారంభోత్సవానికి ఆరు నెలల ముందే..

# హొటల్స్‌కు పెరిగిన గిరాకీ

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 21:** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామమందిరం జనవరిలో ప్రారంభం కానుంది. దీంతో ఇప్పటికే అక్కడ హొటళ్లు, రిసార్ట్లలకు సంబంధించిగా జోరుగా బుకింగ్‌లు జరుగుతున్నాయి. ఆలయం ప్రారంభానికి ఆరు నెలలు ఉండగానే చాలామంది భక్తులు గదులను రిజర్వు చేసుకుంటున్నారు.వివిధ రాజకీయ పార్టీలు జనవరి 12 నుంచి 24 తేదీల మధ్య పెద్ద మొత్తంలో గదులను బుకింగ్స్ చేసుకున్నాయి. అయితే జనవరిలో మకర సంక్రాంతి సందర్భంగా అయోధ్య రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి అంకురార్పన చేయాలని ఆలయ ట్రస్ట్ సభ్యులు భావిస్తున్నారు. అయోధ్య రామాలయం ప్రారంభోత్సవాన్ని ఎంతోమంది ప్రత్యక్షంగా చూడాలని ఆశపడుతున్నారు. అయితే ఈ కార్యక్రమానికి లక్షలాది మంది భక్తులు హాజరవుతారని అధికారులు భావిస్తున్నారు. 15 రోజుల పాటు అయోధ్యలో గదులు కావాలంటూ ఢిల్లీ, ముంబయి సహా అనేక ప్రాంతాల నుంచి ఫోన్లు వస్తున్నాయని హొటల్ నిర్వాహకులు చెబుతున్నారు.అయోధ్య నగరంతో పాటు



చుట్టు పక్కల ప్రాంతాల్లో దాదాపు 150 కి పైగా హొటళ్లు ఉన్నాయి. అలాగే వీటితోసహా 35 గుర్తింపు లేని గెస్ట్ హౌస్‌లు, 50 ధర్మశాలల, 50 హోం స్టేలు ఉన్నాయి. వీటన్నింటిని కలిపితే మొత్తం 10 వేల వరకు గదులు ఉంటాయి.మరోవైపు ప్రభుత్వం కూడా 50

# శివభక్తులకు గుడ్ న్యూస్..

### శివుని నివాస స్థలంగా భావించే మౌంట్ కైలష్ వెళ్లేందుకు త్వరలోనే అనుమతి..

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 21:** టిబెట్ పీఠభూమిలో కొలువుదీరిన మౌంట్ కైలాష్ ప్రాంతాన్ని శివుని నివాస స్థలంగా భావిస్తారు. అయితే ఈ ప్రాంతానికి ఇండియా నుంచి భక్తులు సందర్శించేందుకు త్వరలోనే అనుమతి లభించనుంది. ఈ విషయాన్ని బార్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ అధికారులు వెల్లడించారు. ఇండియా %--% చైనా సరిహద్దు ప్రాంతంలోని పితోరాఘర్ జిల్లా నబిధాంగ్ నుంచి లిపులేక్ పాస్ వరకు రోడ్ కట్టింగ్ పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. దాదాపు ఆరున్నర కిలోమీటర్ల వరకు ఈ పనులు జరుగుతున్నాయని చెప్పారు. సెప్టెంబర్ నాటికి ఇవి పూర్తయితే భక్తులు సందర్శన కోసం



మౌంట్ కైలాష్‌కు అనుమతి ఉంటుందని తెలిపారు.ఇదిలా ఉండగా కైలాష్ %--% మానసరోవర్ యాత్ర కరోనా మహమ్మరి వల్ల ఆగిపోయింది. అప్పటి నుంచి ఇప్పటివరకు ఆ యాత్రను ప్రారంభించలేదు. దీంతో కేంద్ర ప్రభుత్వం మళ్లీ ఈ యాత్రను ప్రారంభించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టింది. వాతావరణం అనుకూలిస్తే సెప్టెంబర్ నాటికే రోడ్ కట్టింగ్ పనులు పూర్తవుతాయని బీఆర్‌వో చీఫ్ ఇంజనీర్ విమల్ గోస్వామి తెలిపారు. ఇదిలా ఉండగా శివుని నివాస స్థలంగా భావించే మౌంట్ కైలాష్ ప్రాంతాన్ని దర్శించుకోవాలని ఎంతోమంది భక్తులు కోరుకుంటారు. త్వరలోనే అక్కడికి వెళ్లేందుకు అనుమతి లభించడంతో శివభక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/

# నీలి మేఘాల మెరుపు..
## ట్రెండీ డ్రెస్‌లో ఆకట్టుకుంటున్న రాశి..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 21:** ఊహలు గుసగుసలాడే మూవీతో సినీరంగ ప్రవేశం చేసింది రాశి ఖన్నా. తొలి చిత్రంతోనే అందం, అభినయంతో మంచి మార్కులు కొట్టేసింది. ఈ చిత్రం తర్వాత వరుస ఆఫర్స్ అందుకుంది ఈ వయ్యారి. దాదాపు అందరి స్టార్ హీరోల పక్కన ఆడిపాడింది. ఇటీవల పక్క కమర్షియల్, థాంక్యూ చిత్రాలలో నటించింది. తాజా ఫోటొలతో తన సౌందర్యం మొత్తం కలగలిపినట్టు ఆకట్టుకుంటుంది ఈ ముద్దుగుమ్మ.







## ఆకాశంలో ఒక తార... బ్లూ డ్రెస్‌లో మెరిసిపోతున్న సదా..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 21:** తెలుగు రాష్ట్రాల్లో సదా అంటే తెలియని వారుండరు. జయం మూవీతో సినీ తెరంగేట్రం చేసింది ఈ ముద్దుగుమ్మ. మొదటి చిత్రం బ్లాక్ బస్టర్ కావడం తెలుగులో వరుస ఆఫర్స్ అందుకుని తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. జూనియర్ ఎన్టీఆర్, బాలకృష్ణ, ఉదయ్ కిరణ్ వంటి ప్రముఖ హీరోలకి జోడిగా నటించింది. ప్రస్తుతం టీవీ షోలలో జడ్జిగా అలరిస్తుంది. తాజా ఈ భామ సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలకుఅభిమానులు ఫిదా అవుతున్నారు.

## చూసి మురవ్వాలె.....



## ఒంపుసొంపుల పరువాలు... ‘అమలా పాల్’ వండర్ ఫోటోస్.

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 21:** తమిళ ఇండస్ట్రీతో సిల్వర్ స్క్రీన్ పై అడుగు పెట్టినా వయ్యారి భామ అమలా పాల్.. ఫస్ట్ సినిమాతోనే మంచి మార్కులు కొట్టేసిందీ. సోషల్ మీడియాలో ద్వారా మరింత ఫాలోయింగ్ ని సంపాదించుకుంది. లేటెస్ట్ గా ఈ అమ్మడు టూర్స్ లో ఎక్కువ కాలాన్ని గడిపేస్తుంది. తాజాగా షేర్ చేసిన ఫొటోస్ మీకోసం...



## దివినుంచి భువికి.. చీరలో వావ్ అనిపిస్తున్న హెబ్బా..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 21:** కుమారి 21ఎఫ్ చిత్రంతో తెలుగు తెరకు పరిచయం అయింది హెబ్బా పటేల్. తొలి సినిమాతోనే తన అందాల వేడితో సిల్వర్ స్క్రీన్‌ని వేడెక్కించి, యూత్ ఆడియన్స్‌ని పడేసింది. ఆ తర్వాత వచ్చిన ఈడో రకం ఆడో రకం చిత్రం అంతగా ఆకట్టుకోలేకపోయింది. తర్వాత నిఖిల్ సరసన ఎక్కడికి పోతావు చిన్నవాడా చిత్రంతో బ్లాక్ బస్టర్ అందుకుంది. దీంతో ఈ అమ్మడికి సూపర్ ఫాలోయింగ్ ఏర్పడింది. ఆ తర్వాత హెబ్బాకు వరస ఆఫర్లు వచ్చినప్పటికీ పెద్దగా హిట్ మాత్రం లేదు.

## కట్టేకాలేంతవరకు నేను చిరంజీవి ఫ్యాన్‌నే.. అది మారదు.. మామపై మమకారం చాటుకున్న బన్నీ

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 21:** ‘పుష్ప’ సినిమాతో పాన్ ఇండియా హీరోగా మారిపోయారు అల్లు అర్జున్. ఈ సెన్సేషనల్ హిట్ మూవీతో ప్రపంచ వ్యాప్తంగా అభిమానులను సొంతం చేసుకున్నారు బన్నీ. ఈ సంగతి పక్కన పెడితే.. అల్లు అర్జున్ నుంచి సామాజిక మాధ్యమాల్లో తరచూ ఒక వార్త వినిపిస్తుంటుంది. అదేంటంటే.. మెగాస్టార్ చిరంజీవి నీడ నుంచి బయటపడేందుకు బన్నీ ప్రయత్నిస్తున్నాడని, చిరంజీవికి దూరంగా ఉంటూ తన ఓన్ బ్రాండ్ బిల్డ్ చేసుకుంటున్నాడని కామెంట్లు వినిపిస్తుంటాయి. అలాగే మెగా, అల్లు కుటుంబాల మధ్య విభేదాలున్నాయని ప్రచారమూ జరుగుతుంటుంది.అయితే ఇవన్నీ కేవలం రూమర్లేనని ‘బేబీ’ అప్రిషియేషన్ మీట్ వేదికగా నిరూపించాడీ పాన్ ఇండియా హీరో. కట్టేకాలేంత వరకు తాను చిరంజీవి ఫ్యాన్‌నే.. అది మారదు అంటూ మామపై ప్రేమాభిమానులు చాటుకున్నాడు బన్నీ. ‘బేబీ’ ర్మాత ఎస్.కె.ఎన్ చిరంజీవి గారికి వీరాభిమాని.



సామాజిక మాధ్యమాల్లో ఎవరైనా, ఎప్పుడైనా చిరంజీవిపై కామెంట్ చేస్తే ఘాటుగా సమాధానం ఇచ్చేవాడు. దీనిని నోటీస్ చేసిన అల్లు శిరీష్ ఏలూరులో ఉన్న ఎస్.కె.ఎన్‌ను తమ దగ్గరకురమ్మని పిలిపించాడు. అలా ఆయన మా కుటుంబంలో మెంబర్ అయ్యాడు’ అని పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్న అల్లు అర్జున్ ‘కట్టే కాలేంత వరకు నేను చిరంజీవి అభిమానినే.. అది ఎప్పటికీ మారదు’ అని చెప్పుకొచ్చాడు.



## మెగా ఫ్యామిలీలో పెళ్లి సందడి..
### వరుణ్, లావణ్యల వివాహానికి ముహూర్తం ఫిక్స్! వెన్యూ ఎక్కడంటే?

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 21: మెగా ఫ్యామిలీలో పెళ్లి సందడి మొదలైందా? ప్రేమలో మునిగి తేలుతున్న వరుణ్ తేజ్, లావణ్యల త్రిపాఠి త్వరలోనే ఏడడుగులు వేయనున్నారా? వీరి పెళ్లికి ముహూర్తం ఫిక్స్ అయ్యిందా? అంటే అవుననే టాక్ వినిపిస్తోంది. జూన్ 9న మెగా బ్రదర్ నాగబాబు కుమారుడు వరుణ్ తేజ్, లావణ్యల ఎంగేజ్‌మెంట్ గ్రాండ్‌గా జరిగింది. మెగా, అల్లు ఫ్యామిలీస్‌తో పాటు పలువురు సెలబ్రీటీలు హాజరై కాబోయే దంపతులను ఆశీర్వదించారు. ఇక పెళ్లికి కాస్త సమయం పడుతుందని, అయితే ఈ ఏడాదిలోనే గ్రాండ్ వెడ్డింగ్ ఉంటుందని టాక్ వినిపించింది. అందుకు తగ్గట్టుగానే ఎంగేజ్‌మెంట్ పూర్తి కాగానే మళ్లీ సినిమాల్లో బిజీ అయ్యాడు మెగా ప్రిన్స్. ప్రస్తుతం ‘గాంఢీవధారి అర్జున’ సినిమాలో నటిస్తున్నాడు వరుణ్. చాలా వరకు షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మూవీ ఆగస్టు 25న గ్రాండ్‌గా రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. అయితే ఈ మూవీ రిలీజ్‌కి ఒక్కరోజు ముందే అంటే ఆగస్టు 24నే వరుణ్, లావణ్యల పెళ్లి జరగనుందని తెలుస్తోంది. ఇటలీలో డెస్టినేషన్ వెడ్డింగ్ జరగనుందని ప్రచారం జరుగుతోంది.అయితే మూవీ రిలీజ్‌న్ పెట్టుకుని వరుణ్ లావణ్యతో పెళ్లిపీటలెక్కుతాడా? లేదా ఇది కేవలం పుకార్లేనా? అన్నది తెలియాల్సి ఉంది. మరోవైపు నిశ్చితార్థం చేసుకున్న వరుణ్, లావణ్య టూర్లు, డేట్లకు వెళుతున్నారు. అందుకు సంబంధించిన ఫొటోల్ని సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. ఇక సినిమాల విషయానికొస్తే గాంఢీవధారి అర్జున సినిమాకు ప్రవీణ్ సత్తార్ దర్శకత్వం వహిస్తున్నారు. మాజీ మిస్ ఇండియా మానుషీ చిల్లర్ టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం కానుంది.

## మినిమమ్ బజ్‌తో..! బాక్సాఫీస్ దగ్గర దూసుకుపోతోన్న బేబీ


**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 21:** మినిమమ్ బజ్‌తో..! అది కూడా సాంగ్స్‌తో వచ్చిన క్రేజ్తో..! రీసెంట్ గా రిలీజ్ అయిన బేబీ మూవీ బాక్సాఫీస్ దగ్గర దూసుకుపోతోంది. మహానగరంలో కురుస్తున్న ముసురును తట్టుకుంటూ.. హౌస్ ఫుల్ షోలతో ముందుకెళుతోంది. పెద్ద పెద్ద హీరోల సినిమాల మల్లే.. యూత్‌ను ఎంగేజ్ చేస్తూ%ా% ఎంటర్‌టైన్ ఏకంగా 50 కోట్ల మార్క్ వైపుగా పరుగెడుతోంది. మేకర్స్ తమ పోస్టర్స్‌లో కోట్ చేస్తున్న కల్ట్ క్లాసిక్ అనే లైన్‌ను జెస్టిఫై చేస్తోంది. ఎస్ ! సాయి రాజేష్ డైరెక్షన్లో.. ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య, విరాజ్ అశ్విన్ కీ రోల్స్‌లో.. తెరకెక్కిన కాంటెంపరరీ ట్రైయాంగిల్ లవ్ స్టోరీనే బేబీ మూవీ. ఇక జూలై 14న రిలీజ్ వరల్డ్ వైడ్ రిలీజ్ అయిన ఈ మూవీ.. డే వన్ నుంచి సూపర్ డూపర్ కలెక్షన్లు రాబడుతోంది. దాంతో పాటే.. ఇండస్ట్రీ పీపుల్ మనసు గెలుచుకుంటోంది.






## కలియుగ వీరుడిగా ప్రభాస్.. అంచనాలు పెంచేస్తున్న ప్రాజెక్ట్ కే!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 21:** ‘కలియుగపు చీకటి రోజుల్లో ఓ దుష్టశక్తి ప్రపంచాన్ని తన ఆధీనంలోకి తీసుకోవాలని ప్రయత్నాలు చేస్తుంటుంది. దేవుళ్లను కూడా అంతం చేస్తానని ప్రతినబూనుతుంది. ప్రజలందరూ తన బానిసలుగా ఉండాలని ఆజ్ఞాపిస్తుంది. ఆ దుష్టశక్తిని, దాని అనుచరగణాన్ని అంతమొందించడానికి ఓ వీరుడు ఉద్భవిస్తాడు’ అంటూ కామిక్ పోస్టర్‌పై రాసివున్న మాటలు సినిమా కథ గురించి తెలియజేస్తున్నాయి. గతంలో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో దర్శకుడు నాగ్‌అశ్విన్..మానవ రూపంలో ఉన్న అవతార పురుషుడు కథ ఇదని పేర్కొన్నారు. తాజాగా రిలీజైన కామిక్ పోస్టర్ కూడా ఇదే విషయాన్ని ధృవపరుస్తున్నది. కామిక్ కాన్ ఈవెంట్‌లో కమల్‌హాసన్, ప్రభాస్, నాగ్‌అశ్విన్, రానా తదితరులు పాల్గొంటున్నారు. ప్రస్తుతం వీరి ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. వైజయంతీ మూవీస్ పతాకంపై సి.అశ్వనీదత్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



## ఇద్దరు స్టార్ హీరోస్ సినిమాల్లో ఛాన్స్ మిస్ చేసుకున్న రష్మిక..
### చాలా బాధగా ఉందంటోన్న నేషనల్ క్రష్..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 21: కిరిక్ పార్టీ సినిమాతో కన్నడ సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టి ఇప్పుడు పాన్ ఇండియా హీరోయిన్?గా గుర్తింపు సంపాదించుకుంది రష్మిక. పుష్ప సినిమాతో ఒక్కసారిగా ఈ ముద్దుగుమ్మ క్రేజ్ మారిపోయింది. దీంతో బాలీవుడ్ నుంచి వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. అటు నార్త్.. ఇటు సౌత్ ఇండస్ట్రీలలో బ్యాక్ టూ బ్యాక్ సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉంది ఈ బ్యూటీ. అయితే బీటౌన్ లో ఎక్కువగా సినిమాలు చేస్తుండడంతో డేట్స్ అడ్జస్ట్ కాకపోవడం వల్ల దక్షిణాది చిత్రాలను వదులుకోవాల్సి వస్తుందని అంటోంది రష్మిక. ఇప్పటికే సౌత్ ఇండస్ట్రీలో తాను కొన్ని మూవీస్ వదిలేయాల్సి వచ్చిందని.. అవి కూడా టాలీవుడ్, కోలీవుడ్ లోని పెద్ద హీరోస్ చిత్రాలని చెప్పుకోచ్చింది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రష్మిక.. తన మనసులోని మాటలను పంచుకున్నారు.

సినీరంగంలో నిలదొక్కుకోవాలంటే అదృష్టం చాలా ముఖ్యమని తెలిపింది రష్మిక. గతంలో మెగాస్టార్ చిరంజీవి, మాస్ డైరెక్టర్ కొరటాల శివ కాంబోలో వచ్చిన ఆచార్య చిత్రంలో వచ్చిన అవకాశాన్ని వదిలేసుకుందట. అలాగే కోలీవుడ్ స్టార్ విజయ్ తళపతి నటించిన మాస్టర్ మూవీని రిజెక్ట్ చేసానని.. ఇంత పెద్ద స్టార్ హీరోలతో నటించే అవకాశాన్ని వదులుకోవడం చాలా బాధను కలిగించిందని చెప్పుకొచ్చింది. కష్టపడి పనిచేస్తే ఏ రంగంలోనైనా టాప్ పొజిషన్ కు చేరుకోవచ్చని చెప్పింది. తాను ముందుగా మోడలింగ్ తో కెరీర్ ప్రారంభించి హీరోయిన్ గా ఎదిగానని తెలిపింది.

Published by: Rathnasri Latha on Behale of RRR Media Patel Nagar chowrasta.. Amberpet.. Hyderabad.. Telangana. 500013 cell: 888643 1510, 9949 152838